
## గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి




PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## ఎమ్మెల్యే రేవూరికి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 246 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 02 సెప్టెంబర్ 2025


# ఎగువన వర్షాలతో భారీగా వరదలు

**మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం**

**అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు మిగతా2లో...




# భారత్, రష్యాలది బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోదీ**




## విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు**



**అమరావతి,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని మిగతా2లో...



## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

**ఆత్మప్రబోధానుసారం ఓటేయండి**

**చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి మిగతా2లో...

## హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు చుక్కెదురు

**సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు**




**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** హైకోర్టులో కెసిఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది.కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. విచారణ జరిపిన మిగతా2లో...



## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, 01(పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మిగతా2లో...

## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, 01(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

## వారు కోరినట్లే సిబిఐ విచారణ

**☛ నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే**

**☛ పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**




**హైదరాబాద్,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా మిగతా2లో...

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**

స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య, విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే

మిగతా2లో...



**9 నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**



**పాట్నా,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు మిగతా2లో...

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# ఎగువన వర్షాలతో భారీగా వరదలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టెక్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడు కోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీల కతీతంగా ఓటె-య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు- పలువురు ఎంపీలు హాజరయ్యారు. మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తు ందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ- చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచే శారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాల న్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

# హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు.


# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్‌డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

(మొదటి పేజీ తరువాయి)





హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరికి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**యూత్ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలలో 20% సీట్లు కేటాయించాలని వినతి**

**ఆత్మకూర్, సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):**పరకాల అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదు లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మరియు వివిధ స్థాయి కమిటీ సభ్యులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు 100కు పైగా జరుపుకోవాలని అన్నారు.




**స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌లో 20 శాతం సీట్లు కేటాయించాలి** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్,పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ కమిటీ బృందంతో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు 20% సీట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న అమలు చేస్తామని అన్నారు. యువతతోనే కాంగ్రెస్ పార్టీకి,దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు.యువత కష్టపడి పనిచేయాలని అలాగే ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ వ్యతిరేక ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద శ్యామ్, సింగారపు రాజేష్, ఉపాధ్యక్షులు మేకల అనిల్,అచ్చ వర్ష , ప్రధాన కార్యదర్శి శ్రీరామ్,ఆత్మకూర్ అధ్యక్షుడు తనుగుల సందీప్, దామెర అధ్యక్షుడు నల్ల సుధాకర్, నదికూడా అధ్యక్షుడు కుమారస్వామి, పరకాల అధ్యక్షుడు కృష్ణకాంత్,మండల ఉపాధ్యక్షులు మండల నరేష్, రాఘవ, వెంకటేష్, రేగుల రాజు, వెంకటేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

- **జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**
- **ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్**




**హన్మకొండ, సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యు న్యూస్):** గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగ వంతంగా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించు కొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధి కారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 18, హెల్త్ మరియు సానిటేషన్ 08, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 11, టౌన్ ప్లానింగ్ 41, నీటి సరఫరా 01, హార్టికల్చర్ 02 మొత్తం 81 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి , డిఎఫ్ఓ శంకర్ లింగం, సిహెచ్ఓ రమేష్, ఇన్చార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి: సీఎం రేవంత్ రెడ్డి

- **వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**
- **సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి**
- **24/7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**
- **భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**





**హన్మకొండ సెప్టెంబర్-01(పిసిడబ్ల్యు న్యూస్):** వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు, వరద సహా యంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధ రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతు న్నారని, గత వరదల సమయంలో వినియో గించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేం దుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 732 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్%ఒ%బీ రోడ్లు, జాతీయ రహదారులు, 374 కోట్ల విలువగల 577 %ఖవీ% ల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు, 8.95 కోట్ల విలువ గల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బతిన్నా యని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. వరదల నేపథ్యం లో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉదృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనలపై రాక పోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరును కలెక్టర్లు పర్య వేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

# నవరాత్రుల ఉత్సవాల ముగ్గుల పోటీలు





**వరంగల్, సెప్టెంబర్ 01(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సిద్ధివినాయక యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ముగ్గుల పోటీలు నిర్వాహకులు నిర్వహించారు. స్థానిక మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగురంగుల ముగ్గులతో గణపతి మండప ప్రాంగణం ఆహ్లాదకరంగా మారిందనీ నిర్వాహకలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో సాంప్రదాయ పట్ల ఆసక్తిని పెంచుతాయని తెలిపారు. ముగ్గుల పోటీలలో స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని నిర్వాహకులు అభినందించారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..: చల్లా ధర్మారెడ్డి..





**నడికుడ, సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికుడ మండలంలోని కంఠాత్మకూరు,ధర్మారం, ముస్త్యాలపల్లి,చౌటుపర్తి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు చింతిరెడ్డి వెంకట్రాంరెడ్డి,దూలం రమేష్, బందెల కాంతలక్ష్మి,వేల్పుల శృతి కుటుంబాలను సోమవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన కౌకొండ రోడ్డు పని పూర్తి చేయాలి: దిలీప్, విష్ణు







**నడికుడ, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మ సమాజ్ పార్టీ కౌకోండ గ్రామ కమిటీ, మరియు బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో R & B డిపార్ట్మెంట్ DEEకి జయశంకర్ రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. ముఖ్య విషయం ధర్మారం క్రాస్ రోడ్డు నుండి కౌకొండ గ్రామానికి వచ్చే 1 కిలో మీటర్ బీటీ రోడ్ పూర్తిగా ధ్వంసం అయిపోయి గుంతలు గుంతలు గా మారడం జరిగింది. కాబట్టి ఈమధ్య విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాలకి కంకర తేలి నీరు నిలువ ఉండి గ్రామ ప్రజలు ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. దాని వల్ల ప్రయాణికుల వాహనాలు ప్రమాదానికి గురై చాలామంది గాయాల బారిన పడ్డారు. ఇంత పెద్ద ప్రమాదం జరుగుతున్న గ్రామ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ కనీసం స్పందించడం లేదు, మా గ్రామాన్ని పట్టించుకునే వ్యక్తులే కరువయ్యారు. కావున మా కౌకొండ గ్రామానికి ఉన్నది ఒకే రోడ్డు కాబట్టి దీనిని అతి తొందరలో గుంతలు పూడ్చి బీటీ వేసి రోడ్డు పని పూర్తిచేయాలని ధర్మ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఇనుగాల దిలీప్ మహారాజ్, మరియు బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేకల విష్ణు మహారాజ్ లు డి, ఈ, ఈ, గారికి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గ్రామ కమిటీ సభ్యులు చుక్క సూర్యం, మేకల శోభన్ రాజ్, చుక్క సునీల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించాలి: సూపర్వైజర్ జయప్రద



**చిట్యాల, సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం నైన్ పాక సెక్టార్ సమావేశాన్ని జరుపుకోవడం జరిగింది. సెక్టార్ మీటింగ్ యొక్క ఉద్దేశాన్ని జయప్రద సూపర్వైజర్ వివరించారు. ప్రతిరోజు టీచర్స్, ఆయాలు కచ్చితంగా ఉదయం తొమ్మిది గంటల నుండి నాలుగు గంటల వరకు సమయపాలన పాటించాలి. వేడివేడిగా రుచిగా, భోజనం తయారు చేసి పెట్టాలి. బాలమృతం, పల్లి పట్టి తీసుకొనే వారికి తప్పనిసరి ఫేస్ క్యాప్చర్ అయినా తర్వాతనే పుడ్డు ఇవ్వాలి. ప్రతినెల పిల్లల బరువు ,ఎత్తు చూసి లోప పోషణను గుర్తించి, ఆరోగ్య పరీక్షలు చేయించాలని నెలకొకసారి తల్లుల సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివాహాలు, దత్తత, అనాధ బాల బాలికలను గుర్తించడం, గృహహింస చట్టం గూర్చి, ప్రభుత్వ హస్పటల్ డెలివరీ గూర్చి అవగాహన కల్పించాలని సూపర్వైజర్ జయప్రద అన్నారు.

## బిజెపి నాయకుడు తోట సాగర్‌కు అనారోగ్యం ...

**- ఫోన్లో పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...**





**కరీంనగర్,సెప్టెంబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి నాయకుడు, ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారోగ్య బారిన పడ్డారు. కరీంనగర్ లోని మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవసరమైన వైద్య పరీక్షలను చేపట్టి తోట సాగర్ కు స్టంట్ వేశారు. తోట సాగర్ అనారోగ్య విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్లో మాట్లాడిఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. ఆసుపత్రి వైద్యులతో బండి సంజయ్ కుమార్ మాట్లాడి తోట సాగర్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా నియమితులైన కొర్ని అనిల్




**కురవి, సెప్టెంబర్01(పి.సి.డబ్ల్యూ న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరో శక్తివంతమైన బలం చేరింది. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కొర్ని అనిల్ నియమితులయ్యారు.ఎన్నికైన ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ విశ్వసనీయ అనుచరుడిగా కొర్ని అనిల్ ఇప్పటివరకు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించారు. సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను స్వీకరించారు.ఈ నియామకాన్ని కాంగ్రెస్ నాయకులు హర్షిస్తూ, యువతలో పార్టీ ఆలోచనలను బలంగా వ్యాప్తి చేసి, పార్టీ బలోపేతానికి కొర్ని అనిల్ మరింత కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.

## శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ సమితి అద్వర్యంలో మహా అన్నప్రసాదం, సహస్ర దీపారాధన కార్యక్రమం



**గంగాధర,సెప్టెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానము, సహస్ర దీపారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజనలు చేస్తూ విగ్నేశ్వరుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.



# గృహ నిర్మాణ పనులలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూన్యూస్):** జిల్లాలో నూతన గృహ నిర్మాణ పనులను చేపడుతున్న ఇంటి యజమానులు, బిల్డర్లు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, టైల్స్, మార్బుల్ పనులకు స్థానిక యూనియన్ కార్మికులనే నియమించుకోవాలని శ్రీ రాజరాజేశ్వర టైల్స్ అండ్ మార్బుల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం, సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి కోరారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూస్థానికేతర కార్మికులు తక్కువ ధరకు పని చేయడానికి ముందుకు వస్తున్నప్పటికీ, వారి పని నాణ్యత ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.




నాసిరకం పనుల వల్ల ఇంటి యజమానులకు ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని, పని మధ్యలో వదిలివెళ్లిపోవడం, సమస్యలు తలెత్తినప్పుడు అందుబాటులో లేకుండా పోవడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని వారు తెలిపారు. స్థానిక యూనియన్‌లో సభ్యులుగా ఉన్న కార్మికులను నియమించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, స్థానిక కార్మికులు తాము చేసే పనికి పూర్తి బాధ్యత తీసుకుంటారన్నారు. ఒకవేళ భవిష్యత్తులో ఏవైనా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. ఈ పద్ధతి ద్వారా ఇంటి యజమానులు సుదీర్ఘకాలం పాటు భరోసా పొందవచ్చని, నాణ్యమైన పనికి హామీ లభిస్తుందని పేర్కొన్నారు. పని కోసం పెదపల్లికి వచ్చే ఇతర ప్రాంతాల కార్మికులు సైతం స్థానిక యూనియన్‌లో చేరి సహకరించాలని అసోసియేషన్ నాయకులు తెలిపారు. దీనివల్ల కార్మికులందరికీ ఒక వేదిక ఏర్పడుతుందని, పని నాణ్యత, పారదర్శకత మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం ద్వారా స్థానిక వృత్తులకు మద్దతు లభిస్తుందని, సమాజంలో సౌభ్రాతృత్వం కూడా పెంపొందుతుందని అసోసియేషన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి గడ్డం తిరుమల్, ప్రచార కార్యదర్శి మిరినల రవీందర్ రావు, ఉప్పు వెంకటేశ్వర్లు, భరణి రమేష్, గడ్డం శేఖర్, ఇరువురాళ్ల అంజి, కొండి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అవినీతిని సిబిఐకి అప్పగించడంతో బిఆర్ఎస్‌లో వణుకు మొదలైంది...

- మానేర్ డ్యాం నీళ్లు కాళేశ్వరం నీళ్లెలా అవుతాయి ఇది అమరవీరులను అవమానపరచడం కాదా.
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ అన్ని ఆధారాలు బయటపెట్టింది.
- బిఆర్ఎస్ నాయకులు ఎన్ని డ్రామాలు చేసినా చివరికి జైలుకు వెళ్ళక తప్పదు.
- సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.





**కరీంనగర్,సెప్టెంబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణకు సీబీఐ కి అప్పజెప్పడంతో బిఆర్ఎస్ నాయకుల్లో వణుకు మొదలైందని ఎలాగైనా ప్రజలను గందరగోళం లో పడేయాలని డ్రామాలకు తెర లేపారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మానేర్ డ్యాం నీళ్లు తీసుకొచ్చి కాళేశ్వరం జలాలు అంటూ అమరవీరుల స్తూపం పై నీళ్లు చల్లి అమరవీరులను అవమానపరిచారని అందుకే అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేశామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ అన్ని ఆధారాలు బయట పెట్టిందని కాళేశ్వరం ప్రాజెక్టులోని మిగితా బ్యారేజీలు లింక్ కెనాల్ లలో కూడా నాసిరకం నాణ్యత లోపం ఉందని స్పష్టంగా పేర్కొన్నదని నరేందర్ రెడ్డి అన్నారు.ఇన్నాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆహా ఓహో అని పొగడిన బిఆర్ఎస్ నాయకులకు అవినీతి బండారం బయటపడుతుండడంతో డ్రామాలు మొదలుపెట్టారని నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్ని డ్రామాలు చేసినా చివరకు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జైలుకు వెళ్ళక తప్పదని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్,వెన్న రాజమల్లయ్య,దండి రవీందర్, అక్బర్ అలీ,సలీం,కుర్ర పోచయ్య,వంగల విద్యాసాగర్,ఎండి చాంద్ పాషా,నెల్లి నరేష్,బషీర్,మహమ్మద్ భారీ,షభానా మహమ్మద్, అస్థాపురం రమేష్,కుంభాల రాజ్ కుమార్,ముల్కల కవిత,షెహెన్న,అస్థాపురం తిరుమల,సుదర్శన్,ఎల్లారెడ్డి,కిరణ్ రెడ్డి,లింగమూర్తి,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం గ్రాడ్యుయేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ మీట్‌కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారి...








**కరీంనగర్,సెప్టెంబర్1(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీమ్‌నగర్ ముస్లిం గ్రాడ్యుయేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణా రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీక్ అన్సారీ పాల్గొన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ నగరానికి చెందిన ముస్లిం మేధావులు, విద్యావంతులు, సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ముస్తఫా అలీ అన్సారీ, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అల్తాఫ్ అహ్మద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్దుల్ బారీ, ఆదిల్, బిలాల్ షేరా తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఇంగ్లిష్ మెంబర్ మొహమ్మద్ ఖాలిద్‌ను ఏకగ్రీవంగా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోగా, విద్యార్థుల కోసం ప్రత్యేక టీచింగ్, గైడెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం చేశారు.తన ప్రసంగంలో చైర్మన్ తారిక్ అన్సారీ మాట్లాడుతూ, ముస్లింలు విద్యతో పాటు ఎడ్యుకేషన్ ఫీల్డ్‌లో కూడా తమ ప్రతిభను చాటుకోవాలని, అప్పుడు మాత్రమే తమ హక్కుల పరిరక్షణ మరియు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. సమావేశంలో వివిధ ప్రతినిధులు మైనారిటీ కమిషన్ చైర్మన్‌కు పలు సమస్యలు, డిమాండ్లు వినిపించగా, వాటిని సాధ్యమైనంతవరకు సమయానికి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్దుస్సమద్ నోవాబ్, సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జాకిర్ హుస్సేన్, మొహమ్మద్ యూసుఫ్, మొహమ్మద్ ఇమ్తియాజ్ ఉద్దీన్, మొహమ్మద్ నిసార్ అహ్మద్, షేఖ్ అబ్దుస్సమద్ తదితరులు సహా నగరానికి చెందిన పలువురు గౌరవనీయులు పాల్గొన్నారు.

## సందర్శకుల కోసం సీపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక లౌంజ్ ప్రారంభం






**హన్మకొండ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపిని కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన గది (లౌంజ్) ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం ప్రారంభించారుసందర్శకులకు సౌకర్య వంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ లౌంజ్ ఏర్పాటు చేయ బడింది ఇందులో కూర్చునే సౌకర్యాలు, త్రాగునీటి సదుపాయం, పత్రికలు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించ బడ్డాయి ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ప్రజలు పోలీస్ కార్యాల యానికి వచ్చే సందర్భంలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ లౌంజ్ ఉపయోగపడుతుంది. ప్రజలకు సౌకర్యం కల్పించ డం మా ప్రాధాన్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, డేవిడ్ రాజు తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం...



**రామడుగు సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని నెంబర్ వన్ యూత్ రామడుగు వారి ఆధ్వర్యంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు అన్న ప్రసాదం వితరణ ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు భక్తులకు నాయకులకు మరియు మిత్రులు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంతర్జాతీయ కుంగ్ ఫు అండ్ తైక్వాండో 2025 ఛాంపియన్షిప్ లో ఆదిభట్ల శ్రీ చైతన్య విద్యార్థికి బంగారు పతకం



**హన్మకొండ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యు న్యూస్):** గత ఆగస్టు మాసంలో ఇంటర్నేషనల్ ఓపెన్ టు స్పోర్ట్స్ ఆల్ స్టైల్ కరాటి కుంగ్ ఫు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2025 బ్రూస్లీస్ జీట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆఫ్ ఇండియా 24 ఆగష్టు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసఫ్ గూడ హైదరాబాద్ పోటీలను నిర్వహించారు. వివిధ దేశాల నుంచి ఛాంపియన్షి ప్ కి పోటీలో పాల్గొన్నారు అందులో భాగంగా తెలంగాణ నుండి ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో ఏడవ తరగతి చదువుతు న్న విద్యార్థి బి.నితిన్ రెడ్డి ప్రథమ బహుమతిగా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ జి యం సతీష్ అన్నారు. పోటీ ప్రపంచంలో ఇలాంటి మరెన్నో విజయాలను సాధించాలని కొనియాడారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ ఐ లు వెంక రెడ్డి, రవీందర్ రెడ్డి, రవితేజ, కో.. ఆర్డినేట ర్స్ పుల్లారావు, రవి ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్ వైస్ ప్రిన్సిపల్ వాహిని డీన్స్ మహిపాల్ రెడ్డి, సాయి కుమార్ ఎ ఓ వెంకటేశం ఇస్మాయిల్ ఇంచార్జిలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా మారిన వెల్దుర్తి నుండి మెదక్ వెళ్ళే రహదారి.

**యాభై గ్రామాల ప్రజలకు తప్పని తీవ్ర అవస్థలు**

**పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు**
















**మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లాలోని బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిన మండలం వెల్దుర్తి. ఎటు చూసినా పచ్చని పంట పొలాలు, సమృద్ధిగా నీరు, నాన్ పొల్యూషన్ ఏరియా. ఈ సందర్భంగా వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు ఇరవై నాలుగు కిలోమీటర్ల దూరం ఇదే ప్రధాన రహదారి.ఒక్క వెల్దుర్తి మండల ప్రజలే కాకుండా శివ్వంపేట్, తూప్రాన్ మండలాలకు చెందిన ప్రజలు కూడా ఇదే రహదారి గుండా మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు.దాదాపు 50 గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి. కానీ ఈ రోడ్డు దుస్థితి చూస్తే కడుపులోని పేగులు బయటకు వస్తాయి. ఎన్నోసార్లు విన్నపాలు మరి ఎన్నో సార్లు వినతులు అయినా కానీ మార్పు రాలేదు.ఎందుకంటే ఇది ఇంతకు ముందు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ కు చెందిన రోడ్డు. అందుకే డబుల్ రోడ్డుగా రూపాంతరం చెందలేదు.అయితే రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న రోడ్డు కావడం వలన ఇద్దరు ఎమ్మెల్యేలు అనుకుంటే తప్ప పని కాదు. కానీ ఈ రోడ్డును రెండు వరుసల రహదారిగా నిర్మాణం చేయడానికి ఎందుకు ప్ణనుకోవడం లేదో అర్థం కావడం లేదు.గతంలో పలు మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, జిల్లా పరిషత్ చైర్మన్ కూడా ఇదే రోడ్డుగుండా మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మీటింగ్, ఇతర అఫీషియల్ మీటింగ్ లకు వెళ్తారు. కానీ ఒక్క రోజు కూడా ఈ రోడ్డు గురించి ప్రస్తావించిన దాఖలాలు లేవు. ఎందుకో మరి అర్థం కావడం లేదు.మెదక్ జిల్లాలో ఏదైనా అధ్వానంగా ఉన్న రోడ్డు అంటే ఇదే కావచ్చు బి ఆర్ ఎస్ నాయకులు వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి వాపోయారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు ఎమ్ పి లు ఈ రోడ్డు పై దృష్టి పెట్టి డబుల్ రోడ్డు గా మార్చాలని మా వెల్దుర్తి మండల ప్రజల తరఫున మా యొక్క విన్నపం అని ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో ఇదే రోడ్డు రిబిటీ కోసం 11 కోట్లు మంజూరై మూలుగుతున్నాయి. కనీసం కాంట్రాక్టర్ రీబిటి కూడా చేయలేక భయపడిపోతున్నాడు. ఎందుకంటే ఈ ప్రభుత్వంలో బిల్లులు వస్తాయో రావో అని కాంట్రాక్టర్లు వెనకడుగు వేశారు అనేది వాస్తవం.ఇంకా పలు రోడ్ల కోసం దాదాపు 40 కోట్లు సాంక్షన్ అయ్యి కూడా పనులు చేపట్టక నిధులు అలాగే ఉండిపోయాయి. చాలా గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం, వ్యాపారపరంగా అఫీషియల్ పరంగా అన్ని ఆఫీసులో జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. కనుక ప్రతిరోజు వేలమంది ప్రజలు ఇదే రోడ్డుగుండా జిల్లా కేంద్రానికి వెళ్ళవలసిన పరిస్థితి. ఇక విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. ఈ రోడ్డు గుండా బస్సులు తిరగవు ఎప్పుడో అమాస- పున్నానికి ఒకసారి బస్సు వేస్తారు ఏమైనా అంటే రోడ్డు బాగాలేదు అనే సాకుతో బస్సులు కూడా రావడం లేదు. దానివల్ల చాలా మంది ప్రజలు తప్పని స్థితిలో ఆటోలను ఆశ్రయించవలసి వస్తుంది.ఇదే రోడ్డు గూండా నిత్యం వోవర్ లోడుతో వందలాది టిప్పర్ లారీలు తిరుగుతాయి. కానీ ఆ క్రషర్స్ వాళ్ళకు కూడా మనసు రావడం లేదు కనీసం కోంచేం రాక్ పౌడర్ వేసిన గుంతలు లేకుండా కోంచేమైనా సమస్య పరిష్కారమైతుండే.కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా ఇంచార్జీ మంత్రి కి మెదక్ యంపి రఘునందన్ రావుకి,జిల్లా కలెక్టర్ కి వెల్దుర్తి మండల ప్రజల తరఫున మా ప్రత్యేక విన్నపం. మీరైనా ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మాణం చేయాలని మా యొక్క



విన్నఉంచుకుంటున్నామని అన్నారు.

## యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా సిల్వర్ జూబ్లీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు...







**కరీంనగర్,సెప్టెంబర్1(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ లోని యువ మిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 25వ సిల్వర్ జూబ్లీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ కొనసాగుతున్నాయి.25 సంవత్స రాలు గాదిగ్విజయంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా చేపడుతున్నారు. విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున శివ పార్వతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు జింక శ్యామ్, సతీష్,వేణు, కనకయ్య,విగ్రహ దాతలు ఉప్పునూటి వానీ. కి . కీ.శే.లు.ఇస్తారి లతోపాటు కళ్యాణం సందర్భంగా అమ్మాయి తరఫున సంధ్య విజయ్, అబ్బాయి తరఫున వెంకటేశ్వర్లు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మఠం బిక్షపతి స్వామి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం అందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలో 3వ వార్డులో గల మల్లికార్జున దేవాలయంలో శివపర్వతులా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మల్లికార్జున యూత్ సభ్యుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మఠం బిక్షపతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిన్నా, విజయ్, మల్లికార్జున యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రాసదవితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏం పి పి రామ గౌడ్, మాజీ ఏ ఎమ్ సి చైర్మన్ మల్లికార్జున గుప్తా, మాజీ కౌన్సిలర్ రత్నం గౌడ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాలతో భారత్‌లోని పలు రంగాలపై పెనుప్రభావం పడుతుంది.

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం న్యూ బస్టాండ్ దగ్గర సామ్రాజ్యవాదం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం, మల్లేశం మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ, ఫార్మా రంగాలపై అధిక ప్రభావం చూపనుందని, ఫార్మాకు రంగానికి కేంద్రమైన ఇండియాపై యూఎస్ అదనపు సుంకాలను విధించడాన్ని ఖండిస్తున్నామని ఆయన అన్నారు రష్యా చమురును కొనుగోలు చేస్తున్నారనే సాకుతో ఇండియాపై అదనపు సుంకాలు వేయడం దారుణమన్నారు. అమెరికా సుంకాల కారణంగా దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి పెను నష్టం వాటిల్లనుందని చెప్పారు.ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని, ఆయా ఉత్పత్తులపై ఎంతమేర సుంకాల విధించారో ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అమెరికా టారిఫ్‌లకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై, పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇండియా పై అదనపు సుంకాలను విధించడాన్ని ఖండిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ,మాణిక్యం,జిల్లా సహాయ కార్యదర్శి ఎం,యాదగిరి, సురేష్ నాయకులు లక్ష్మణ్ యాదయ్య నర్సింలు రాజేష్ మల్లేశం సురేష్, కృష్ణ, వెంకట, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**మీ సమస్యలకు సత్వర న్యాయం జరగనప్పుడు నేరుగా జిల్లా పోలీసు కార్యాలయానికి రావచ్చు**

**ఫిర్యాది సమస్యలను విని,వారి సమస్యల తక్షణ పరిష్కారానికై చర్యలు**

**యస్.హెచ్.ఓలకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని,వారి సమస్య స్థితి, జాప్యానికి గల కారణాలను సంబంధిత ఎస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని,చట్టప్రకారం కేసులను పరిష్కరించా ల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది.జిల్లా ప్రజలు తమ సమస్యకు స్థానికంగా పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు,పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరలో గణపతి మండపాల్లో బాంబు డిస్పోజల్ తనిఖీలు




**గంగాధర సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఈరోజు గంగాధరలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గారి ఉత్తర్వుల మేర కు కరీంనగర్ నుండి వచ్చిన బాంబు డిస్పోజల్ టీం గంగాధర పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని గణపతి మండపాలలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బాంబులు గాని , ఇతర ఏమైనా ప్రేలుడు పదార్థాలు గానీ, అనుమానా స్పదంగా ఉన్న వస్తువులను బాంబుడిస్పోజల్ టీం చేత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో గంగాధర ASI భగవాన్ రెడ్డి మరియు బాంబు డిస్పోజల్ టీం ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నా రూటు సెపరేటు అంటున్న అధికార పార్టీ నేత



**హన్మకొండ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యు న్యూస్):** అధికార పార్టీ అక్రమాలు రోజు రోజుకు పెరుగుతున్న పిర్యాదులు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పేరు చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్న 14వ డివిజన్ అధ్యక్షుడు ఇంతియాజ్ తమకు సంబంధించిన పెద్ద మనుషుల తీర్మానం ప్రకారం కబరిస్తాన్లో శాశ్వత కట్టడాలు (ఘోరీ) కట్టొద్దు అని తీర్మానం ఉన్న కూడా, అధికార పార్టీ నేను, నాకేమైతుంది అని సొంత మైనారిటీ పెద్దల తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాణం చేస్తుండగా అడ్డుకున్న స్థానిక పెద్దలు.సదరు వ్యక్తి స్పందిస్తూ మీరందరూ వేరు, నేను వేరు, అనే రీతిలో అతని ప్రవర్తన కొనసాగుతున్నట్లు కొందరు మైనారిటీ ఆరోపిస్తున్నారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, నాకు అండగా ఎమ్మెల్యే నాగరాజ్ ఉన్నాడు అనే ధీమా వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపిస్తున్న ప్రజలు గతంలో కూడా అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికార పార్టీ అండ దండలు ఉన్నట్లు సమాచారం. దీనిపై సదరు ఎమ్మెల్యే ఎలా స్పందిస్తాడో వేచి చూడాలని ప్రజలు అనుకుంటున్నారు. తనను నమ్ముకున్న నాయకుని కోసం న్యాయాన్ని తొక్కి పెడతాడా తను నమ్ముకొని ఓట్లు వేసిన ప్రజల కోసం న్యాయాన్ని గెలిపిస్తాడా వేచి చూస్తున్నారు.

## వినాయక ఉత్సవాలలో భాగంగా 6వ రోజు అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న పృథ్వీరాజ్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని,భక్తులతో కలసి భోజనాన్ని పంచుకున్న మాదిరి పృథ్వీరాజ్. అన్నదానం అన్నది అతి పెద్ద దానం అనే మన సంస్కృతిని ప్రతిబింబించే ఈ సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవకులు, నిర్వాహకులను అభినందించారు. భక్తులందరితో ఆప్యాయంగా కలిసిన పృథ్వీరాజ్, వినాయక నవరాత్రి ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను మరింత బలపరుస్తాయని అన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

**● కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా ? ● అరెస్టులతో, నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలి ● ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ 18000,/లు అమలు చేయమంటే అరెస్టులా ? ● అక్రమ అరెస్టుల పట్ల తీవ్రంగా ఖండించిన సీఐటీయూ**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శాంతియుతంగా చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తీసుకుపోవడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు. సోమవారం అర్ధరాత్రి ఇండ్ల దగ్గరకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏంటి? కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే ఇదేనేమో ? అని అనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఆశ,వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణం అని అన్నారు. ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదని అన్నారు. ఆశ వర్కర్లు పారితోషికం వద్దు పిక్స్ వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన కనీస వేతనం 18000 రూపాయలు, ఆరోగ్య కమీషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ బయలుదేరుతున్న ఆశలను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు నిర్బంధించడం అన్యాయమని వ్యక్తం చేశారు. ఇండ్లకు వెళ్లి అర్ధరాత్రిలో పోలీసులు అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. అరెస్టులతో నిర్బంధ లతో ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు కెసిఆర్ పదేళ్ల పరిపాలన నిర్బంధాలతోని సాగిందని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల పక్షపాతిక వివరించాలని కోరారు. వారి శ్రమకు వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయినా కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.





# కురవిలో ఘనంగా గణపతి ఉత్సవాలు

**మహబూబాబాద్ జిల్లా కురవి సెప్టెంబర్ 01(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలంలోని వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఏడో వార్డు నీల ట్యాంకు ఖమ్మం రోడ్డు సమీపంలో త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం మండపం దగ్గర అన్నదాన ప్రసాద దాత జర్నలిస్ట్ ఆమెడ నాగరాజు కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయక స్వామిని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారుఅదేవిధంగా భక్తులు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మామిడి నవీన్,రచ్చ అనిల్ చేన్నబోయిన రవి చేన్నబోయిన వీరేందర్, పాశం వినోద్, విద్యాసాగర, చేన్నబోయిన చింటూ, చెన్నబోయిన రవీందర్,అల్లి వీరన్న, అప్పాల పునేష్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభ ఏర్పాటుకు సమీక్ష సమావేశం

**అక్టోబర్ 19న ఏర్పాటు చేసే తెలంగాణ రాష్ట్ర మహాసభలను దిగ్విజయం చేయండి.**

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నాయకులు సంసిద్ధం కావాలి**

**వైద్యనాథ్..దక్షిణ భారతదేశ కార్యదర్శి ఏ.ఐ.ఎస్.ఎస్.డి.**

**దాసరి లక్ష్మయ్య రాష్ట్ర అధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా బిహెచ్ఇఎల్ ఆర్ సి పురం బుద్ధ విహార్ లో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన అధ్యక్షత వహించి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ భవిష్యత్ కార్యాచరణ 11 వ రాష్ట్ర మహాసభల ఏర్పాటుకు దళ్ నేతల అభిప్రాయ సేకరణ తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా దక్షిణ భారతదేశ కార్యదర్శి దళితరత్న వైద్యనాథ్ పాల్గొని ఆల్ ఇండియాలోని అన్ని రాష్ట్రాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అను మహోన్నతమైనటువంటి సామాజిక పోరాట ఉద్యమాన్ని భారతదేశంలో పలు రాష్ట్రాలలో కొనసాగుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ భారత రాజ్యాంగంలోని హక్కుల్ని ప్రతి పౌరుడికి అందే విధంగా, బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాలను అక్రమాలను చట్టబద్ధంగా అంతమొందించి అట్టడుగు వర్గాల ప్రజలకు రాజ్యాంగ హక్కులను పరిచయం చేస్తూ ప్రజలకు స్ఫూర్తిగా భారత రాజ్యాంగ హక్కుల సాధనకు నడుం బిగించి పోరాటాలు చేస్తూ విజయాలు సాధిస్తున్న గొప్ప చరిత్ర గల సామాజిక స్వాతంత్ర ఉద్యమమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి దళిత బహుజన బిడ్డలు ముందుకొచ్చి కంకర బద్ధులై ఈ మహోన్నతమైన సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుడుతూ భారత రాజ్యాంగ హక్కుల్ని సంపూర్ణంగా పొందడం కోసం విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది బడుగు బలహీన వర్గాల కు స్ఫూర్తిగా ఉద్యమాలను తీసుకొని హక్కులు సాధించుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా నెలకొంది అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది దళ్ నేతలను తెలంగాణ రాష్ట్ర మహాసభలకు ఆహ్వానించి సుశిక్షుతులైనటువంటి సామాజిక ఉద్యమ సారదులుగా తీర్చిదిద్ది సమాజ మార్పు కోసం సమాజ హితం కోరి సామాజిక హక్కుల సాధనకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు,అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన మహోన్నతమైన సామాజిక ఉద్యమాన్ని పిడికిల్లు బిగించి భారత రాజ్యాంగ హక్కుల్ని సంపూర్ణంగా పొందడం కోసం సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం దళ్ నేతలుగా మన పైన ఉంది అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా యువతి యువకులు విద్యార్థిని విద్యార్థులు వృద్ధులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మహాసభకు హాజరై అంబేడ్కర్ ఆశయాన్ని తెలుసుకొని విజ్ఞానవంతులుగా మారి ఉన్నత శిఖరాలకు ఎదగడం కోసం ఈ మహోన్నతమైన ఉద్యమాన్ని అందుకోవాలన్నారు. అక్టోబర్ 19 హైదరాబాదులో నిర్వహించే శాంతి చక్ర కార్యాలయానికి వేలాదిగా కదలిరండి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఉద్యమాన్ని బలోపేతం చేయండి అన్నారు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న ఎస్. నర్సింగ్ రాజ్, ప్రధాన కార్యదర్శి దశరథ్, సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, నిర్మాణ కార్యదర్శి దళితరత్న డా.కాసాల అంబదాస్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటస్వామి, రాష్ట్ర కోశాధికారి మద్దిలేటి పాల్గొన్నారు.

# సామరస్యానికి ప్రతీక వినాయక ఉత్సవాలు

**అన్నదానం గొప్పదానం**

**ప్రజలతో కలిసి భాగస్వామ్యం అయిన ఆదిత్యరెడ్డి**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో కలిసి స్వయంగా అన్నదానం చేస్తూ సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. శ్రీరామ్ నగర్ కాలనీ,సిటిజెన్ కాలనీ,గౌతమ్ నగర్, బండ్లగూడ,నాయకోటి బస్తీ,ప్రణీత్ కాలనీ, వెంకటేశ్వర ఆలయం,గోనెమ్మ బస్తీ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రజలతో కలిసి వినాయక సేవలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ మన సంప్రదాయాల్లో అన్నదానానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప పుణ్యం లేదు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. అలాగే, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, "ప్రజాసేవలో ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**● ప్రజావాణి కార్యక్రమానికి 179 వినతులు**



**హన్మకొండ,సెప్టెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారుఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు 179 వినతుల ను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరగా ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమం నాటికి వినతులను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హన్మకొండ బస్ స్టాండ్‌లో పిక్ పాకెటింగ్ చేసిన మహిళా దొంగ అరెస్ట్

**● ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్**

**హన్మకొండ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ బస్టాండ్ లో ములుగు జిల్లా గొల్లవాడ గ్రామానికి చెందిన మహిళ ప్రమీల హాస్పిటల్ కి వెళ్దామని హైదరాబాద్ హనుమకొండ బస్టాండ్ కి వచ్చి, బస్సు ఎక్కుతుండ గా రద్దీ సమయం చూసి ఆమె భుజానికి వేసుకున్న పర్సులో నుండి 75 వేల రూపాయలు ఒక గుర్తు తెలియని మహిళా దొంగిలించినట్టు గ్రహించి వెంటనే కేకలు వేయగా అక్కడే పెట్రోలింగ్ చేయుచున్న ఎస్సై కిషోర్ మరియు హన్మకొండ ఇంటర్ సెప్టార్ పోలీసులు వెంటనే బస్టాండ్ మొత్తం తనిఖీలు చేపట్టగా ఒక మహిళ అనుమానాస్పదం గా పారిపోతుండగా, పట్టుకొని విచారించగా ఆమెది మహారాష్ట్ర నాగ పూర్ కి చెందిన -సరిఫ బాయి సురేష్ మంకార్, ఆమె బ్యాగ్ ని చెక్ చేయగా అందులో దొంగిలించిన 75000/- రూపాయలు నగదు ఉన్నాయి, తర్వాత ఆమెను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఆమెపై గతంలో హైదరా బాద్ లో ఇదే తరహా దొంగతనం కేసు నమోదు అయినట్టు తెలిసింది మహిళ ఫిర్యాదు మేరకు ఎస్సై కిషోర్ కేసు నమోదు చేసి అట్టి మహిళ నిందితు రాలని రిమాండ్ కు తరలించినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ బస్టాండ్లో ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు బస్సులో సీటు గురించి ఆలోచిస్తూ తమ ఫోన్లు, పర్సుల గురించి ఆలోచించరు, ఇదే అదునుగా భావించి దొంగలు బస్సు ఎక్కేక్రమం లో ప్రయాణికుల ఫోనులు పర్సు లను దొంగలిస్తారు. కావున ప్రయాణికులు తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు.



# ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొని అంబేద్కర్ బాటలో పయనించాలి

**దళితుల ఆభ్యునతికి రౌతు రమేష్ కృషి.**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య.**







**హన్మకొండ సెప్టెంబర్ 01(పిసిడబ్ల్యు న్యూస్):** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొవాలని, దళితుల ఆభ్యునతికి రౌతు రమేష్ కృషి మరువలేని దని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎర్రగట్టు గుట్ట సమీపం లోని బాలాజి గార్డెన్ లో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ విద్యుత్ ఉద్యోగానికి పదవి విరమణ, సన్మాన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అథిదిగా హజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రౌతు రమేష్, ప్రమీల దంపతులను సన్మానించా రు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తరతరాలు గా బానిసత్వంలో మునిగి పొయిన ఎస్సీ, ఎస్టీ ల విముక్తికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. అర్. అంబేద్కర్ జీవితాంతం పొరాటం చేశారన్నారు. ప్రశ్నించే తత్వం లేకపొతే సమాజ మనుగడ లేదన్నా రు. చదువే సమాజ మార్పు కు దోహదం చేస్తుందన్నా రు. మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ మాట్లాడు తూ సామాన్య కుటుంబం నుండి రౌతు రమేష్ ఎదిగి వచ్చాడన్నారు. డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడు తూ వామపక్ష భావజాలం తో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రౌతు రమేష్ జీవితం మొదలు పెట్టి జర్నలిస్టుగా,ఉద్యోగిగా పని చెస్తునే దళిత ఉద్యమం లో క్రియాశీలకంగా పనిచెస్తు న్నాడన్నారు. ఈ సమావే శంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, వివిధ సంఘాల నాయకులు పాల్గోని రౌతు రమేష్ ను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నమీండ్ల శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జెఏసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షు లు అంకేశ్వరపు రాంచందర్ రావ్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సింగారపు రవి ప్రసాద్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు పసుల దాసు, దోమ కొమురయ్య, చిలువేరు స్వామి, మొగిళి, వివిధ సంఘాల నాయకులు బండి ఆశోక్, ప్రవీణ్ కుమార్ పాల్వోన్నారు.

## మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్.**



**నెక్కొండ సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లా నెక్కొండలో మహ్మద్ ఖన్నా (ఆర్టీవో ఏజెంట్)వారు నిర్వహించిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు చల్లా శ్రీపాల్ రెడ్డి, ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ సోమ సత్తి రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్,మెర్గు విజయ్, గంధం సుధాకర్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,వనం యాకంతం, తాళ్లపెల్లి భాస్కర్,తాళ్లపెల్లి చెన్నకేశవులు, నేతుల సారంగం, లైశెట్టి వినయ్,వడ్డే సంతోష్, కొత్త వాడసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ సెప్టెంబర్ 9న మహా గర్జనను విజయవంతం చేయండి

**● ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు**



**చిట్యాల, సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని మడి పెల్లి శ్యాంబాబు మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి చిట్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల , బీడీ, చేనేత, కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి ?4000 కు పెంచాలని... అర్హులైన అందరికీ నూతన పెన్షన్లు మంజూరు చేయాలనీ ఇతర 13 డిమాండ్స్ సాధన కై..సెప్టెంబర్ 9న, హైదరాబాద్,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో జరగనున్న మహాగర్జన విజయవంతనికై వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయూత పెన్షన్ దారులందరూ తరలిరావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చింత నిప్పుల బన్నీ మున్నూరు కాపువృద్ధుల చిట్యాలమండల అధ్యక్షులు బుర్ర వీరయ్య గౌడ్ పోలంరెడ్డి రాములు సాద యాదగిరి బుర్ర కొమరయ్య పక్కి పోచయ్య బుర్ర వీరయ్య గాజర్ల సమ్మయ్య గౌడ్ సమ్మక్క రాజయ్య వీరస్వామి వికలాంగులు వృద్ధులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కీలక నిర్ణయం.. డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధం





**యాదాద్రి సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ కీలక నిర్ణయం.. డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధంతెలంగాణ రాష్ట్రంలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్ ఫోన్లు వినియోగించడాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు నేటి సెప్టెంబర్ 1 నుంచి పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనుంది. ఎంపిక చేసిన 11 డిపోల పరిధిలో ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలవుతుంది. గ్రేటర్ జోన్‌లోని ఫరూక్‌నగర్, కూకట్‌పల్లి డిపోలు ఈ జాబితాలో ఉన్నాయి.

# అసెంబ్లీలో 42% బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మమైన విజయం

**● బీసీ రిజర్వేషన్లపై బిజెపి బీఆర్ఎస్ గల్లీలో సైసై ఢిల్లీలో నైనై ● బీసీ బిల్లుతో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచింది ● డిక్లరేషన్ ఒకటే కాదు డెడికేషన్ కూడా ఉండాలి ● సామాజిక న్యాయ సూత్రానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది ● జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి,బి ప్రభాకర్ రెడ్డి**





**యాదాద్రి సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికలతో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో జనాభా ప్రాత్పాదికన బీసీలకు 42% రిజర్వేషన్ అవకాశాలు కల్పించడం కోసం బీసీ బిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక విజయమని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు.అసెంబ్లీలో బీసీ బిల్ ఆమోదం తెలపడంతో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,టీవీ శ్రీనివాస్,పోత్నక్ ప్రమోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలు బీసీ బిల్లుపై గల్లీలో జై కొడుకుతూ ఢిల్లీలో బిల్లుకు మద్దతు తెలపడం లేదని ఆరోపించారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం బీసీలకు ఒక వరం అని అన్నారు.బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం సామాజిక న్యాయ సూత్రాలకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు.కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు అయ్యిందని అన్నారు. కెసిఆర్ బీసీల వ్యతిరేకని తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు ఒక నియంత పాలన లాగా నడిపారని, బీసీలకు 33 శాతం రిజర్వేషన్లను 23% రిజర్వేషన్లుగా మార్చి మరణ శాసనం రాశారని అన్నారు.మేధావుల సూచనల మేరకు కుల గణన చేపట్టి దేశానికే తెలంగాణ రాష్ట్రము రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు.బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లు ముస్లింలను చేర్చారని సాకుతో బీసీల వ్యతిరేకిగా మారిందని టీఆర్ఎస్ బిజెపి పార్టీల బీసీ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. 42 శాతం బీసీ బిల్లు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలంతా సంబరాలు జరుపుకుంటున్నారని రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై చేసిన పోరాటం అమోఘం అన్నారు. బీసీ బిల్లుతో రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీల హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. బిల్లుకు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద బాణా సంచాలు కాల్చి స్వీట్ పంపించేసి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు,మార్కెట్ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,మాజీ కౌన్సిలర్ సలావుద్దీన్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ సోమ రవీందర్ రెడ్డి, నల్లమాస రవి,బోనగిరి పట్టణ అధ్యక్షులు సేవాదళ్ డాకూర్ ప్రకాష్,గుమ్మడిల రమేష్, మండల నాయకులు సిరికొండ శివకుమార్, బట్టు సందీప్, జిల్లా కార్యదర్శి నుంచు నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్,ఎండి తాయారు,మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మోహన్ బాబు,ఎనగండ్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కప్పల నరసింహ మృతదేహానికి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**యాదాద్రి సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం సిపిఐ శాఖ కార్యదర్శి కప్పల నరసింహ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహా కార్యదర్శి చెడే చంద్రయ్య, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు , మండల నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి, కలెక్టరేట్ ముందు ధర్నా

**వైద్య సమస్యలను పరిష్కరించాలి**

**ప్రైవేటు వైద్య దోపిడిని నివారించాలి**

**ప్రభుత్వ వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలి**

**ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)**

**తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్**




**యాదాద్రి సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది.ముఖ్య అతిథులుగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడారు.వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు.వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు,గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు.

## పింఛన్లు సకాలంలో ఇవ్వలేదని కొలనుపాకలో రాస్తారోకో



**యాదాద్రి సెప్టెంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజున సకాలంలో పింఛన్లు ఇవ్వటం లేదని గ్రామంలోని రోడ్డుపైన పింఛన్ దారులు రాస్తారో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీతా చేనేత బీడీ చేయూత పింఛనుదార్లు పాల్గొన్నారు.




## 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి
# సరికొత్త పోస్టర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబరు 2) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ప్రత్యేక పోస్టర్‌తో పాటు తన అభిమాన హీరోకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కల్యాణ్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ హరీశ్ శంకర్ ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు.. నా సోదరుడు, నా స్ఫూర్తి, నా హీరో.. ఒకే ఒక్క పవర్ స్టార్ పవన్ కల్యాణ్" అంటూ ట్వీట్ చేశారు. దీనికి జతగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌కు, "ఆయన్ను నేను ఇలా చూడాలనుకుంటున్నాను.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా" అని క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. పుట్టినరోజున అభిమాన హీరో సినిమా నుంచి వచ్చిన ఈ అప్‌డేట్‌తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

# గామా పురస్కారాలు...
# బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్

## దుబాయ్‌లో గామా అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహణ

### "పుష్ప 2" సినిమాకు నాలుగు ప్రధాన విభాగాల్లో అవార్డులు
### ఉత్తమ దర్శకుడుగా సుకుమార్ కు అవార్డు



టాలీవుడ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చే గామా 2025 వేడుక ఈ సంవత్సరం ఎంతో ఘనంగా జరిగింది. కెయిన్ ఫ్రా ప్రాపర్టీస్ అండ్ వైభవ్ జ్యువెలర్స్ సమర్పణలో దుబాయిలోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ 5వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు.ఈ సంవత్సరం గామా అవార్డ్స్‌లో "పుష్ప 2: ది రూల్" సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు సహా నాలుగు ప్రధాన అవార్డులను సొంతం చేసుకుంది.

"పుష్ప 2"లో తన అద్భుత నటనకుగాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. దర్శకుడు సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా అవార్డును అందుకున్నారు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినందుకు ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డును పొందారు.

**గామా అవార్డు గ్రహీతలు:**

గామా ఉత్తమ చిత్రం 2024 పుష్ప 2 ది రూల్ (మైత్రీ మూవీ మేకర్స్, యలమంచిలి రవి, నవీన్ యెర్నేని)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ నిర్మాతలు అశ్వినీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ (కల్కి 2898%ాణ)

**సంగీత విభాగాల్లో గెలుచుకున్న వారు:**

నేపథ్య గాయకుడు (పురుషులు) అనురాగ్ కులకర్ణి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి)
నేపథ్య గాయని (మహిళలు) మంగ్లీ (ఫ్యామిలీ స్టార్)
గీత రచయిత రామజోగయ్య శాస్త్రి (దేవర)

**ప్రత్యేక పురస్కారాలు:**

జీవిత సాఫల్య పురస్కారం అశ్వినీ దత్
గ్లోబల్ కమెడియన్ అవార్డు బ్రహ్మానందం
ఫ్యాన్స్ ఫేవరెట్ స్టార్ ఊర్వశీ రౌటెలా
ప్రామిసింగ్ యాక్టర్ సత్యదేవ్ (జీబ్రా)


**రైజింగ్ టాలెంట్ గుర్తింపు:**

ఉత్తమ డెబ్యూ దర్శకుడు యదు వంశీ (కమిటీ కుర్రాళ్ళు)
ఉత్తమ డెబ్యూ నటి (ఫిమేల్) నయన్ సారిక (ఆయ్, క)
ప్రామిసింగ్ యంగ్ యాక్టర్స్ రోషన్, శ్రీదేవి, మానస వారణాశి

ఈ కార్యక్రమానికి ఏ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్, కోటి వంటి ప్రముఖులు జ్యూరీ చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించడం విశేషం.


గామా అవార్డ్స్ ద్వారా కొత్త టాలెంట్‌కు గుర్తింపు లభించడమే కాకుండా, టాలీవుడ్ స్థాయి అంతర్జాతీయంగా మరింత పెరుగుతోందనడానికి ఈ వేడుక ఒక సూచనగా నిలిచింది.

## మళ్లీ వైరల్ అవుతున్న అదితి రావు వివాదాస్పద వ్యాఖ్యలు



సోషల్ మీడియాలో ఎప్పుడు ఎలాంటి వీడియోలు వైరల్ అవుతాయో ఊహించడం కష్టం. కొన్ని సార్లు సెలబ్రిటీలు చిన్న విషయాన్ని గురించి మాట్లాడినా ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతాయి. ఎలాంటి వివాదం లేకున్నా కూడా కొన్ని సార్లు ఆ వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే విధంగా వైరల్ అవుతాయి. ఎంతో మంది హీరోలు, హీరోయిన్స్ పొరపాటున అన్న మాటలు వైరల్ అయ్యాయి. కొన్ని సార్లు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిన సందర్భం కూడా వస్తుంది. ఎంతో మంది హీరోలు హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా ఏదో ఒక వ్యాఖ్య కారణంగా వైరల్ కావడం అనేది మనం చూస్తూనే ఉంటాం. అయితే వారు చేసిన వ్యాఖ్యలు నెలలు దాటిన తర్వాత వైరల్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదితి రావు హైదరి విషయంలో ఇలాగే జరుగుతోంది. మర్డర్ 3 ప్రమోషన్‌లో.. 2013లో వచ్చిన మర్డర్ 3 సినిమా సమయంలో అదితి రావు హైదరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ వ్యాఖ్యలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి అని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో సోషల్ మీడియా ఈ స్థాయిలో లేదని చెప్పాలి. అందుకే అప్పుడు అదితి చేసిన వ్యాఖ్యల ఇంపాక్ట్ ఎక్కువ లేదు. కానీ ఇప్పుడు మాత్రం ఆ వ్యాఖ్యలను చాలా మంది సీరియస్‌గా తీసుకుంటున్నారు. కొందరు ఆ వ్యాఖ్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఉంటే, కొందరు మాత్రం అదితి యొక్క అహంకారపు వ్యాఖ్యలు అంటూ విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా అదితి రావు హైదరి వ్యాఖ్యలను ట్రోల్ చేసిన వారు ఉన్నారు.

# అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. ఈ వారం ఓటీటీలో సందడి చేయబోయే సినిమాలు, సిరీస్లు! సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబందించిన విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# రామ్ గోపాల్ వర్మ ఒక సైతాన్: జగపతిబాబు



తెలుగు సినీ పరిశ్రమలోని ఇద్దరు సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా ఒకే వేదికపై సందడి చేశారు. విలక్షణ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకరిని 'డెవిల్', మరొకరిని 'యానిమల్' అంటూ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు ఈ షోపై అంచనాలను పెంచుతున్నాయి.షోలోకి రామ్ గోపాల్ వర్మను ఆహ్వానిస్తూ, "అందరికీ ఆయన ఆర్జీవీ అయితే, నాకు మాత్రం సైతాన్" అంటూ జగపతి బాబు పరిచయం చేయడం అందరినీ ఆకట్టుకుంది. దీనికి వర్మ నవ్వుతూ స్పందించారు. "ప్రేక్షకుల కోసం ఎప్పుడు సినిమా తీస్తారు?" అని జగపతి బాబు ప్రశ్నించగా, "నా జీవితంలో నేను నేర్చుకున్నది ఒక్కటే.. ఏం చెప్పినా ఎవరూ వినరు" అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

ఆ తర్వాత షోలోకి సందీప్ రెడ్డి వంగాను ఆహ్వానించిన జగపతి బాబు, ఆయనకు బహుమతిగా ఒక వోడ్కా బాటిల్‌ను అందించారు. ఇది చూసిన ఆర్జీవీ, "నాకెందుకు ఇవ్వలేదు? సందీప్ పెద్ద డైరెక్టర్... నేను కాదు అని ఇవ్వలేదా?" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీనిపై జగపతి బాబు స్పందిస్తూ, "మీ ఇద్దరినీ చూస్తుంటే ఒక డెవిల్, ఒక యానిమల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూస్తున్నట్లు ఉంది" అని అనడంతో నవ్వులు పూశాయి.సంభాషణ మధ్యలో, "మనం ఇద్దరం క్లాస్‌మేట్స్ అయితే ఎలా ఉంటుంది?" అని సందీప్ రెడ్డి అడగ్గా, "అలా అయితే మనలో ఎవరో ఒకరు అమ్మాయిగా పుట్టాలి" అని ఆర్జీవీ వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఇలా ఆద్యంతం ఫన్నీగా, ఆసక్తికరంగా సాగిన ఈ ప్రోమో, పూర్తి ఎపిసోడ్‌పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే ఈ పూర్తి ఎపిసోడ్ ప్రసారం కానుంది.